

## యువత చదువుతోపాటు క్రీడారంగంలోనూ నైపుణ్యం పెంపొందించుకోవాలి

### -చిలుక మధుసూదన్ రెడ్డి వెల్లడి.

అబ్దుల్లాపూర్ మెట్/జనవరి12(ప్రజా కలం)

అనాజ్ పూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ పోటీలను జనవరి 12 స్వామి వివేకానంద జయంతి ని పురస్కరించుకొని అనాజ్ పూర్ ప్రీమియం లీగ్ సీజన్ -10 అనాజ్ పూర్ పాటి ప్రీమియర్ లీగ్ సీజన్-7, జూనియర్ నవోదయ యువజన సంఘం ఏర్పాటు చేసిన పలు క్రికెట్ టోర్నమెంట్లను ఆదివారం ఉదయం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి గ్రామ పెద్దలు పలు యువజన సంఘాల సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీం స్పాన్సర్స్ తో పాటు క్రీడాకారులు నిర్వాహకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలి...

ఎల్లారెడ్డి జనవరి 12 ప్రజా కలం ప్రతినిధి : యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని భిక్కనూర్ గ్రామంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివేకానంద 162వ జయంతి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా స్వామి



వివేకానంద విగ్రహానికి పాలతో అభిషేకం చేసి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహనీయుడు స్వామి వివేకానందాన్ని కొనియాడారు. అమెరికాలోని చికాగో మహాసభల్లో అమెరికా పౌరులందరిని ప్రియమైన సోదర సోదరీమణులంటూ సంబోధించి వారి అభిమానాన్ని చురగొన్నారన్నారు. భారతదేశ పేరు ప్రతిష్టలను ప్రపంచమంతా వ్యాపింప చేసిన గొప్ప దేశభక్తుడు స్వామి వివేకానంద అని తెలిపారు. ప్రస్తుతం యువకులంతా స్వామి వివేకానంద ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాలని ఆయన సూచించారు. భిక్కనూరు గ్రామంలోని యువకులు స్వామి వివేకానంద జయంతి ప్రతి సంవత్సరం నిర్వహించడం శుభపరిణామం అన్నారు. చివరగా విశ్వహిందూ పరిషత్ యువకులు డీఎస్పీ శ్రీనివాసులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ చెన్నంగారి శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ గోనె శ్రీకాంత్, మాజీ ఎంపిటిసి, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు మాదాసు వాసవి గౌడ్, విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ ప్రతినిధులు వినోద్ కుమార్, తులసీదాస్, సృజన్ గౌడ్, సాయిరాం, మహేందర్, విష్ణు, చంటి, గ్రామానికి చెందిన యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ సర్వధర్మ ప్రియుడిగా మార్చిన తల్లి జీజావుకు నివాళి

ముంబై,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 12:

బహుజన రారాజు ఛత్రపతి శివాజీకి తొలి గురువు రాజమాత జిజావు గారెన్నది మర్వలేం. శివాజీ మహారాజ్ ని "రైతుల పక్షపాతి రాజు" గా తీర్చిదిద్దిన ఘనత తల్లీ జీజావు



భోస్లే గారిదే. అయితే తమ సామ్రాజ్యనికే అన్నం పెట్టే రైతులు సుఖంగా ఖుషిగా, సర్వ ధర్మాలు కల్సి ఉండాలన్నదే మాత జీజావు బాల శివాజీకి నూరిపోసిన అత్యోన్నతమైన మానవీయ విలువలు. కావున తమ యుద్ధ సైన్యంలో 30 శాతంపైగా ముస్లిం సోదరులను చేర్చడమే గాకుండా అందులో అతి ప్రముఖమైన స్థానాల్లో నియమించారు. ప్రవిత్ర ఖురాన్ గ్రంథంలో బోధించినట్లు ముస్లింలు "ఇమాందార్" గా వ్యవహరిస్తారని తల్లీ శివాజీకి బోధించిన చరిత్రవుంది. మరోవైపు 20శాతం దళితులను, 50శాతం మరాఠా బీసీలతో బలమైన సైన్యాన్ని నిర్మించిన ఘనత ఆమెకే దక్కిందన్నారు. అయితే నేడు ఆమె ఆదర్శాలను ప్రభుత్వాలు అనుసరించాలని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం ప్రముఖ నాయకులు అక్కినపెల్లి దుర్గేశ్ రజక్ కోరారు. ముంబై తెలంగాణ బహుజన ఫోరం, మూఢనమ్మకాల నిర్మూలన సంఘం సంయుక్తంగా ఆదివారం ముంబై బైకల్ల లోగల ఏకైక మాత జిజావు విగ్రహం వద్ద జయంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళి అర్పించారు. ఈ ఉత్సవంలో ప్రొఫెసర్ అకిఫ్ దాఫేదార్, జయేష్ రందివే, రిపబ్లికన్ నేత బాయి జోషి, వృందా ఉల్లారే, కవిత గాంగుర్డే, చేతన, ప్రజ్ఞా, సువర్ణ, కవిత, కార్మిక నేత సిరిపంగి రవీందర్, గాయకులు భీంరత్న మాలజీ, డి.రాజు మహారాజ్, చాంద్ అహ్మద్, మూలనివాసి మాలజీ పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న...

### - బిజెపి రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి జనవరి 12 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి మండలంలోని భిక్కనూర్ గ్రామంలో ఆదివారం జరిగిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో బిజెపి రాష్ట్ర నాయకులు, ప్రముఖ జపాన్ సైంటిస్ట్, సఫల ఆర్గానిక్స్ అధినేత పైడి ఎల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అన్నారు. భారతదేశ గొప్పతనాన్ని



ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. యువకులు అంతా స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ఆయన వెంట పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



## యువత అవకాశాలను సద్వినియోగపర్చుకోవాలి

### -మున్సిపల్ చైర్మన్ నిరంజన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం/జనవరి12(ప్రజా కలం)

సంక్రాంతి పండుగ సందర్భంగా కౌన్సిలర్ కోరేకలమ్మ జంగయ్య నిర్వహించిన ఆదిభట్ల సీజన్ 2 వాలీబాల్ టోర్నమెంట్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి.ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరధారుఢ్యానికి దోహద పడతాయన్నారు.యువత ఈ అవకాశాలను సద్వినియోగపరుచుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్ మామ,పల్లె గోపాల్ గౌడ్, పాండురంగారెడ్డి, శ్రీనివాస చారి,రాజు,పిఏసీఎస్ డైరెక్టర్లు జమ్మ శ్రీశైలం,పల్లె శ్రీకాంత్ గౌడ్,నాయకులు, క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

ఎల్లారెడ్డి జనవరి 12 ప్రజా కలం ప్రతినిధి : ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, ఎంపీ,



ఏఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి సుభాష్ రెడ్డి నివాసంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. గ్రామ స్థాయిలో ప్రజలను చైతన్యపరిచి సంక్షేమ పథకాలను వివరించి ఎన్నికలలో విజయం సాధించేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీజేఆర్ కు ఘన నివాళులు

కూకట్ పల్లి, జనవరి 12, ప్రజా కలం ప్రతినిధి:

మాజీ సిఎల్పి నాయకుడు, మాజీ మంత్రి పి జనార్ధన్ రెడ్డి(పీజేఆర్) జయంతి



సందర్భంగా కే పీ హెచ్ బి భాగ్యనగర్ కాలనీ మెయిన్ రోడ్, పాపిరెడ్డి నగర్ మరియు పీజేఆర్ ఫంక్షన్ హాల్ వద్ద గల పీజేఆర్ విగ్రహాలకుహౌపూలమాలలు వేసి ఘనంగా నివాళుర్పించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ మరియు కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావుహౌ(జీవీఆర్ ). ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక నాయకుడిగా, గొప్ప ప్రజా నాయకుడిగా పిజేఆర్ ను నగర ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేసిన సీఐ సైదా

గజ్వేల్:12 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్- ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డు క్యాసారంలో ఆదివారం స్థానిక కాంగ్రెస్ యువ నాయకుడు కప్ప భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల



కార్యక్రమంలో సిఐ సైదా పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సిఐ సైదా మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల గ్రామంలో స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అభిషేక్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, ధార అశోక్, కొండల్ రెడ్డి, మల్లేష్ గౌడ్, కొండల్ గౌడ్, చంద్రశేఖర్, దండు స్వామి, కప్ప మహేష్, చాకలి మహేష్, సుధాకర్ రెడ్డి,కప్ప యాదగిరి, కప్ప శంకర్, ఎరుకల ఆంజనేయులు, గ్రామ యువకులు,మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తిప్రదాత

### - కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

ఎల్లారెడ్డి జనవరి 12 ప్రజా కలం ప్రతినిధి : స్వామి వివేకానంద యువతకు స్ఫూర్తి ప్రదాత అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన



మండలంలోని భిక్కనూరు గ్రామంలో ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అన్నారు. యువకులు అంతా స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన సూచించారు. ఆయన వెంట గ్రామ మాజీ సర్పంచ్, కిసాన్ కాంగ్రెస్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చెన్నంగారి శ్రీనివాస్ రెడ్డి, రామారెడ్డి మండల మాజీ జెడ్పిటిసి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, స్వామి రెడ్డి, స్థానిక నాయకులు వినోద్ రెడ్డి, దుంపల శ్రీనివాస్, గోనె శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, లక్ష్మణ్ , ఆయా మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### 35 సంవత్సరాల తర్వాత కలిసిన ఆత్మీయ మిత్రులు

**గజ్వేల్ నియోజకవర్గం:12 జనవరి 2025 ( ప్రజా కలం ప్రతినిధి )**

గజ్వేల్ నియోజకవర్గం లోని మజీద్ పల్లి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లో1990- 1991 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నెంటూర్ గ్రామమంలోని ఒక్క ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గురువులను సత్కరించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు



చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ఆత్మీయ సమ్మేళన సమావేశంలో ఆనాటి ఉపాధ్యాయలు బాలరాజు, విశ్వనాథం, కృష్ణ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ చదువుకున్న పాఠశాలకు ఏదో ఒక రకంగా అండగా నిలవాలన్నారు. చదువు నేర్పిన బడిని మరువకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

### -వాసవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ చైర్మన్ మాదారం రమేష్ గౌడ్

ఇబ్రహీంపట్నం/జనవరి12(ప్రజాకలం)

ఇబ్రహీంపట్నంలోని వాసవి రెసిడెన్షియల్ & ఒకేషనల్ యందు ఆదివారం స్వామి వివేకానందుని యొక్క 162వ జన్మదినం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాసవి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ చైర్మన్ మాదారం రమేష్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ..యువతకు స్ఫూర్తి స్వామి వివేకానందుడని తెలిపారు.ప్రపంచంలో ఎక్కడ లేనటువంటి యూత్ భారతదేశంలో ఉందని విద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు. స్వామి వివేకానందుడు అతి తక్కువ కాలం బతికినప్పటికీ కూడా వేలవేల తరాలకు యువతకు కావలసిన శక్తియుక్తులను శక్తి సామర్థ్యాలు ఏ విధంగా ఉండాలి యువత దేశానికి ఎంత ముఖ్యమో అనే విషయాన్ని కూడా ప్రపంచానికి చాటినటువంటి వ్యక్తి స్వామి వివేకానందుడు అని కొనియాడారు. అమెరికాలో జరుగుతున్నటువంటి ప్రపంచ సర్వమత సమ్మేళనంలో పాల్గొని భారతదేశం యొక్క కీర్తి ప్రతిష్టలను ప్రపంచానికి ఎలుగెత్తి చాటిన ఒక హైందవ సంస్కృతిని విధివిధానాలను తెలియజేసినటువంటి వ్యక్తి స్వామి వివేకానందుడు స్వామి వివేకానందుడు చేసినటువంటి ప్రసంగాలకు ముదురాలై సిస్టర్ నివేదిత భారతదేశ స్వామి వివేకానంద వెంట వచ్చి సామాజిక సేవలో పాల్గొన్నారు.అతని వ్యక్తిత్వానికి నిదర్శనం వివేకానందుడు నడిచిన బాటలో మనమంతా యువత నడవాలని యువతకు కావలసినటువంటి శక్తియుక్తులను ఎప్పుడూ కోల్పోరాదని సూచించడం జరిగింది. అదేవిధంగా భారతదేశానికి కావలసినటువంటి యువత ఇనుప కండరాలు



ఉక్కు నరాలు కలిగిన యువత కావాలని తెలియజేశారు.వంద మంది యువతను నాకు ఇవ్వండి దేశాన్ని ఏ విధంగా తయారు చేయాలో నేను చేసి చూపిస్తానని స్వామి వివేకానందుడు ప్రబోధించాడు.అదేవిధంగా భారత ప్రభుత్వం జనవరి 12 న స్వామి వివేకానంద జన్మదినం ప్రకటించిన గత కొన్ని సంవత్సరాల నుండి భారతదేశానికి యువతకు దిశా నిర్దేశాన్ని చూయించినటువంటి వ్యక్తి స్వామి వివేకానందుడు అని తెలిపారు.మనమందరం స్వామి వివేకానందిని అడుగుజాడల్లో నడిచి యువతకు స్ఫూర్తి దేశానికి మనమందరం మన వంతు సహాయ సహకారాలు అందించి ముందుకు తీసుకువెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శేఖర్,కళాశాల ప్రిన్సిపాల్ విక్రం,విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ప్రోత్సహించడం అభినందనీయం

**- కురుమ సాయిబాబా సేవా తత్పరత ఉన్న వ్యక్తి**
**- ముగ్గుల పోటీలు సాంప్రదాయాలకు ప్రతీకలు...**
**- ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు,**
**మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్,**
**ఏఎంసి చైర్ పర్సన్ రజిత వెంకట్రాంరెడ్డి**

ఎల్లారెడ్డి జనవరి 12 (ప్రజా కలం ప్రతినిధి)





మహిళలను ప్రోత్సహించడం అభినందనీయమని, ఇందుకోసం తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించి న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా సేవా తత్పరత కలిగిన వ్యక్తిని ఎల్లారెడ్డి డిఎస్పి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం పట్టణంలోని జీవధాన్ హైస్కూల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని కురుమ సాయిబాబా తన తల్లి దాంట్లో జ్ఞాపకార్థం నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. సంక్రాంతి ముగ్గుల పోటీలు సాంప్రదాయానికి ప్రతీకలు అని అన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొన్న యువతులు తెలుగుదనం ఉట్టిపడేలా సాంప్రదాయాల ను గౌరవిస్తూ అందమైన ముగ్గులు వేసి వాటిని రంగులతో అలంకరించారన్నారు. తెలుగు సంస్కృతి ప్రతిబింబించేలా భోగి మంటలు, గొబ్బెమ్మలు, హరిదాసు, పలు అందమైన చిత్రాలు వంటి రంగవల్లులు తీర్చిదిద్దారన్నారు. అలాగే ముగ్గులతో పాటు మంచి సందేశాలను కూడా అందులో పొందుపరచడం జరిగిందని అభినందించారు. మహిళలు, విద్యార్థినీలు ఆకర్షణీయంగా సందేశాత్మకమైన ముగ్గులు వేసి తమ ప్రత్యేకతను చాటుకున్నారన్నారు. అనంతరం కురుమ సాయిబాబా మాట్లాడుతూ తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ముగ్గుల పోటీలు నిర్వహించ డం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ మాట్లాడుతూ... ఈ ముగ్గుల పోటీలకు ఎల్లారెడ్డి పట్టణంతోపాటు వివిధ గ్రామాల నుంచి మహిళలు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన ముగ్గులు వేసి రంగులను సాంస్కృతి సాంప్రదాయాల ను పాటిస్తూ ముగ్గుల పట్ల మక్కువ చూపుతున్న మహిళలకు అభినందనలు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ... తన తల్లి దండ్రుల జ్ఞాపకార్థంతో ముగ్గుల పోటీలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా మహిళలకు ఉత్సాహం పరిచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టి సహకారాన్ని అందించడం గొప్ప విషయం అని కొనియాడారు. ఈ పోటీలో మొదటి బహుమతి నవనీత, రెండవ బహుమతి మౌనిక, మూడవ బహుమతి అక్షయ, నాలుగవ బహుమతి స్వప్న, ఐదవ బహుమతి మౌనికలను బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య విచ్చేసినటువంటి ప్రముఖులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కురుమ సాయిబాబా శాలువులతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి డి.ఎస్.పి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రజిత, మున్సిపల్ కౌన్సిలర్ నీలకంఠం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు వాసవి గౌడ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు అరుణ, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సొసైటీ డైరెక్టర్ నాగం గోపికృష్ణ, డైరెక్టర్లు సుఖేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకట్రాం రెడ్డి, నాగేష్, నాయకులు విద్యాసాగర్, గోవింద్, నాగం శ్రీనివాస్, సిద్ధు,గణేష్, మహిపాల్, తదితరులు పాల్గొన్నారు.





# ఓయూలో గోవిందు నరేష్ మాదిగకు ఘన సన్మానం



హైదరాబాద్,జనవరి 12, (ప్రజా కలం ప్రతినిధి)

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎం ఆర్ పి ఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గోవిందు నరేష్ మాదిగ ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ నుండి ఫైనల్ వైవా సమర్పించిన (డాక్టరేట్ పొందబోతున్న) సందర్భంగా ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ మరియు తెలంగాణ స్టూడెంట్స్ జాక్ ఫౌండర్ & ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ ఆధ్వర్యంలో విద్యార్థి సంఘాల నాయకుల సమక్షంలో గోవిందు నరేష్ మాదిగకి చిత్రపటాన్ని అందజేసి పూలబొకే శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఎం.ఆర్.పి.ఎస్ అధినేత మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మహనీయులు చూపిన బాటలో నడుస్తూ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థి నాయకులు ఆకాంక్షించారు. ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు డా.వరంగల్ రవి,ఎం ఎస్ ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులుతోకల చిరంజీవి మాదిగ,జాతీయ కార్యదర్శి పల్లెర్ల సుధాకర్ మాదిగ,జార్జిరెడ్డి పిడిఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుమంత్,భీంఆర్మీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు తీగల శివ, పిడిఎస్ యు జిల్లా నాయకులు తీగల శ్యామ్,ఎస్ టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు తాళ్ళ అజయ్,ఎస్ ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వేదాంత్ మౌర్య, ఎస్ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు మొగిలిపాక నవీన్,ఎస్ ఎస్ ఎప్ రాష్ట్ర అధ్యక్షులు శాగంటి రాజేష్, ఎం ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బైరపోగు శివకుమార్ మాదిగ,హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నపాల మహేష్ మాదిగ,ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ,సీనియర్ నాయకులు సామ్రాట్ అజయ్ మాదిగ,తెలంగాణ సమాజ్ స్టూడెంట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వగ్గు వినయ్ విప్లవ్,నాయకులు నందు,అర్జున్,కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ పేరుమాండ్ల గుట్టయ్య గౌడ్,హరీష్,గడప సాగర్,శ్యామ్,వంశీ,మధు ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు




కూకట్ పల్లి, జనవరి 12, ప్రజా కలం ప్రతినిధి:

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శేర్లింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లోని వివేకానంద నగర్ కాలనీలో గల స్వామి వివేకానంద విగ్రహానికి నివాళులు అర్పించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పారన్నారు. దేశ భవిష్యత్తు అయిన యువతకు స్పూర్తిదాయకంగా నిలిచిన స్వామి వివేకానంద ఆశయాలను ఆచరణలో పెడితు దేశ అభివృద్ధిలొ యువత ఒక గొప్ప పాత్ర పోషించాలి అని అన్నారు.

ఏ రోజైతే యువత పూర్తి క్రియాశీలకంగా దేశ అభివృద్ధికి పాటుపడుతుందో ఆ రోజే మనం స్వామి వివేకానంద కు నిజమైన నివాళులు అర్పించినట్టు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేముల ఆంజనేయులు, పర్వతార సతీష్ కుమార్, జగదీష్ గౌడ్, కృష్ణారావు, యశ్వంత్, రవీందర్రావు, రమణారెడ్డి, శ్రీనివాస్, జగదీష్, రవి, అనిల్, మల్లేష్, హరి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత వివేకానందుని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్ళాలి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం/జనవరి12(ప్రజాకలం):

ప్రతి ఒక్కరూ వివేకానందుని అడుగుజాడల్లో నడిచి దేశ ఔన్నత్యాన్ని పెంచాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆరుట్ల గ్రామంలోని వివేకానందుని విగ్రహం వద్ద శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 162 వ స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో పాల్గొని,విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భారత యువతలో చైతన్యాన్ని రగిల్చి,భారతదేశం గొప్పదనాన్ని విశ్వవ్యాప్తం చేసిన ఘనుడు వివేకానందుడని, ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ప్రతిరంగంలో ముందుండాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాషయ్య మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి సలాం నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య మార సురేష్ వెదిరే రమణారెడ్డి మార లక్ష్మణ్ కంబాలపల్లి బుగ్గరాములు ఆమంచ కృష్ణ నూకం శేఖర్ ఆర్ల మల్లేష్ సత్యం చారి ఆర్ల యాదయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రావుల రాఘవ బుస్సు వంశీ కోరే జగదీశ్ తవిటి ఆకాష్ శివాజీ యువజన సంఘం అధ్యక్షులు తవిటి నర్సింహా నూతనగంటి శేఖర్ ఎన్నిదుల జగదీశ్ అంతటి కృష్ణ పొలమోని నాగేష్ కొత్తపల్లి శేఖర్ కొత్తపల్లి హరీష్ మద్దెల రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే మర్రి

మల్కాజిగిరి,జనవరి12,(ప్రజా కలం ప్రతినిధి) మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదివారం నియోజకవర్గ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని వసంతపురి కాలనీలో నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని కుమ్మరి బస్తీలలో సంక్రాంతి సందర్భంగా జరిగిన ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు బహుమతులను అందజేశారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ వసంతపురి కాలనీ నుండి కాలనీ అసోసియేషన్ వారు స్థానిక మహిళలకు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీని నిర్వహించారు ఈ పోటీలలో ప్రతిభ కనబరిచి మంచి ముగ్గులు వేసిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మర్రి రాజశేఖర్ రెడ్డి మహిళలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా కాలనీలో కమిటీ హాల్ ఏర్పాటుకు సహకరించాలని ఎమ్మెల్యేలను స్థానికులు కోరారు తన సహకారం ఉంటుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం నేరేడ్మెట్ డివిజన్ పరిధిలోని కుమ్మరి బస్సులో కూడా సంక్రాంతి సందర్భంగా జరిగిన



ముగ్గుల పోటీలో పాల్గొన్న మహిళలకు గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్,జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీరామ్ ఉపేందర్,లక్ష్మీ ఆనంద్,చిన్న యాదవ్,నవీన్ యాదవ్,జంగరాజు,పిట్టల శ్రీను, శ్రీకాంత్,లక్ష్మణ్, శ్రీధర్, హనుమంత్,కాలనీ అసోసియేషన్ నాయకులు హరిగోపాల్,మోరే,సురేష్ సింగ్,శివ గౌడ్, శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

## బొల్లిగుట్టతండాను పంచాయతీగా చెయ్యొద్దని మనవి

ఇబ్రహీంపట్నం, జనవరి 12, (ప్రజాకలం):

మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డిని పలువురు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిదంగా నందివనపర్తి అనుబంధ గ్రామమైన బొల్లిగుట్టతండాని మరో గ్రామపంచాయతీగా చేయవద్దని పాత గ్రామ పంచాయతీలోనే ఉంచాలని విన్నవించారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అనంతరం గ్రామంలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే పనులు మంజూరు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీశైలం, సాజిద్, యాదగిరి, ప్రశాంత్, శివాగౌడ్, హరి, చంద్రు, సరియా, జన్య, శంకర్, రాములు, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నో సూక్తులతో యువకులలో ప్రేరేపించిన మహా పురుషుడు వివేకనంద

మల్కాజిగిరి,జనవరి12,(ప్రజా కలం ప్రతినిధి)

స్వామి వివేకానంద 162 వ జయంతి సందర్భంగా, వివేకానంద రైసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో మల్కాజిగిరి నియోజకవర్గం,గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని వీధి నెంబర్ 28 లో ఘనంగా వివేకానంద జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వివేకానంద రైసింగ్ సొసైటీ అధ్యక్షుడు కుమ్మరి రాజు స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమ్మరి రాజు మాట్లాడుతూ వివేకానందుడు ప్రతి ఒక్క యువకుడికి స్ఫూర్తి అని,యువకులు తమ కలలను సహకారం చేసుకోవడానికి వారి శక్తిని వెలికి తీయాలని,రామకృష్ణ మఠాన్ని ఏర్పాటు చేసి మందలో ఒకరిలా కాకుండా వందలో ఒకరిలా ఉండడానికి ప్రయత్నం చేయాలని ఎన్నో సూక్తులతో యువకులలో ప్రేరేపించిన మహా పురుషుడు స్వామి వివేకానందాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో వివేకానంద రైసింగ్ సొసైటీ ప్రతినిధులు ఆకాష్ ,నితిన్, లచ్చయ్య,దశరథ్,నర్సింగ్, గణేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పాలెం గ్రామంలో స్వామి వివేకనంద 163 వ. జయంతి వేడుకలు

మోర్తాడ్,(ప్రజా కలం ప్రతినిధి) జనవరి 12:

మోర్తాడ్ మండల కేంద్రంలోని పాలెం గ్రామంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో స్వామి వివేకానంద163 వ.జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ మోర్తాడ్ మండల ఉపాధ్యక్షులు కుంట శ్రీనివాస్ మాట్లాడుతూ వివేకానందుడి అడుగుజాడల్లో యువత నడవాలని, దేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి వివేకానందుడు,సుసంపన్నంగా విరాజిల్లవలసిన మన దేశం బ్రిటిష్ వారి కబంద హస్తాల్లో నలిగిపోతున్న రోజులవి, భారతీయులంతా నిరాశ నిస్పృహల చీకట్లలో బ్రతుకున్న కాలమది. అదిగో అలాంటి సమయంలో సూర్యుడు సరికొత్త రూపంలో కలకత్తా లో ఉదయించాడు. భయమంటే తెలియని కళ్ళు,తేజస్సుతో నిండిపోయిన మొఖం,గంభీరమైన గొంతు,బలిష్టమైన శరీరం, దేశ భక్తికి నిలువెత్తు రూపం ఆయనే స్వామి వివేకానంద. కుల, మత, జాతి, లింగ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి ఆదర్శం ఆయన. ఇండియాలోని యువతకు రోల్ మోడల్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల ఉపాధ్యక్షులు కుంట శ్రీనివాస్ రెడ్డి, కిషన్ మోర్చా ఉపాధ్యక్షులు కొమ్ముల శేఖర్ రెడ్డి,గౌతంరెడ్డి,గణేష్,హరీష్, మహేందర్, శ్యామ్,శేఖర్,అశ్వంత్, అకిరానందన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సంక్రాంతికి ఊరెళ్లే వాహనదారులు జాగ్రత్తలు తీసుకోవాలి

## హైదరాబాద్ గ్రీన్ ఫార్మసీటి సీఐ కృష్ణంరాజు




ఇబ్రహీంపట్నం, జనవరి 12, (ప్రజాకలం ):

సంక్రాంతికి ఊరెళ్లే వాహనదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ సీఐ కృష్ణంరాజు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.... వాహనాల కండీషన్ ఒకటికి రెండు సార్లు చెక్ చేసుకోవాలని, టైర్లు, ఇంజిన్ కండీషన్ ఉందో లేదో చూడాలన్నారు. వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణించవద్దనీ, సొంత వాహనాల్లో రాత్రిపూట ప్రయాణాలను తగ్గించాలని సూచించారు. అనుభవం ఉన్న డ్రైవర్ను మాత్రమే తీసుకెళ్లాలని, సంక్రాంతిని సరదాగా గడపాలని ఆయన కోరారు.

# కంటోన్మెంట్ ప్రజల దాహం తీర్చింది పీజేఆర్




కాంటోన్మెంట్ జనవరి 12 ప్రజాకలం ప్రతినిధి.
కంటోన్మెంట్ నియోజకవర్గానికి తాగునీరు అందించిన ఘనత దివంగత సీఎల్పీ నాయకుడు పిజిఆర్కి దక్కిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుల్లి కిషన్ స్పష్టం చేశారు. పి జనార్ధన్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. 1994 నుండి 1999 వరకు కేవలం 26 మంది ఎమ్మెల్యేలతో అసెంబ్లీలో కదగడలాడించిన ఘనత ఆయనకే దక్కిందని ఈ సందర్భంగా కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం పోరాటం చేసిన ఆయన కార్మిక నేతగా ప్రజల గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. రాష్ట్రానికి మెట్రో రైలు వచ్చిందంటే పీజేఆర్ చూసిన కృషి అని కంటోన్మెంట్ కాంగ్రెస్ నాయకుడు దేవేందర్ స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజల దాహాన్ని తీర్చేందుకు కృష్ణా జలాలు సైతం ఆయన సారథ్యంలోనే వచ్చినట్లు గుర్తు చేశారు. మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఆరోగ్యశ్రీ సేవలు కాంగ్రెస్ పార్టీ హయాంలోనే అందాయని స్పష్టం చేశారు. కంటోన్మెంట్ నియోజకవర్గానికి బిజెపి బీఆర్ఎస్ పార్టీలు ఏం చేశారో వివరించాలని సవాల్ విసిరారు. సీఎం రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. అధికారం అడ్డం పెట్టుకొని కేవలం ఆస్తులు సంపాదించారు తప్ప, ఏం చేశారని ప్రశ్నించారు. కేటీఆర్ లొట్ట పీస్ నాయకుడని ఆరోపించారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ మనుగడ కొనసాగదని జోస్యం చెప్పారు. కంటోన్మెంట్ బీజేపీ నేత,నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ పై ధ్వజమెత్తారు కేవలం పదవిని కాపాడుకోవడం కోసమే ఆయన పని చేస్తున్నారు? తప్ప ప్రజా సమస్యలను పరిష్కారం చేయడం లేదని ఎద్దేవా చేశారు. కంటోన్మెంట్ అభివృద్ధి కోసం బిజెపి పాత్ర ఎంతో శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ కాంగ్రెస్ నాయకులు జంపన ప్రతాప్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద - బండి రమేష్

కూకట్ పల్లి, జనవరి 12, ప్రజా కలం ప్రతినిధి:
140 ఏళ్ల క్రితమే భారతదేశ వాణిని గొప్పతనాన్ని విదేశాల్లో ఘనంగా చాటిన మహనీయుడు స్వామి వివేకానంద అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ఆదివారం స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్ లో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలి

మల్కాజిగిరి,జనవరి12,(ప్రజా కలం ప్రతినిధి)
సంక్రాంతి పండుగను ప్రతి ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి,మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి అన్నారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నాచారం వైజయంతి వద్ద ఏస్ ఏస్ ఏస్ యువ సేన ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన యువజన దినోత్సవానికి, ఉచిత పతంగుల పంపిణీ కార్యక్రమానికి సంతోష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పతంగుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్ రెడ్డి మాట్లాడుతూ పతంగులను ఎగుర వేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. చైనా మాంజా తో తలెత్తే అనర్థాల పై అందరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.నైలాన్,సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు.చైనా మాంజా వాడకుండా కాటన్ దారం వాడాలని సూచించారు. మంజా దారం సైనికుడి ప్రాణాల్ని తీసిందన్నారు. యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలనీ యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో బీఎస్ఏ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ,నాచారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బండారం శ్రీకాంత్ గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటుక కృష్ణా రెడ్డి,మామిడాల రాజారెడ్డి, రాకేష్,బాలు,గద్ద క్రాంతి కిషోర్,జావీద్,మధు సూధన్ రెడ్డి,మాజీ సైనికుడు ఎస్ఎస్ యువసేన సభ్యులు రమాకాంత్ లోకే,కిషోర్ రెడ్డి, సాయిచంద్,ఆరెళ్ల శ్రీధర్, సురేందర్,మహేష్ రెడ్డి,ఆలేటి శ్రీకాంత్,అక్షంత్,విజయ్, రాజు,కమల్,సెబాస్టియన్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

మల్కాజిగిరి,జనవరి12,(ప్రజా కలం ప్రతినిధి)
స్వామి వివేకానంద జయంతి నాచారం లో ఘనంగా నిర్వహించారు.నాచారం డివిజన్ బిజెపి అధ్యక్షులు ప్రకాష్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి




ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ వివేకానందను స్ఫూర్తిగా తీసుకొని మన జీవితం లో పాటించి సమాజంలో ఆదర్శం గా ఉండాలన్నారు. అప్పుడే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. యువత భవిష్యత్‌లో రాణించేందుకు ఆయన సూక్తులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడ్చల్ జిల్లా దిశ సభ్యులు రవి నాయక్,బిజెపి నాయకులు మల్లెల నర్సింగ్ రావు,బేక్కరి రవీందర్ రెడ్డి, రాగిరి మోహన్ రెడ్డి,ఉప్పల్ మహిళా కన్వీనర్ అనిత పద్మారెడ్డి,రవికాంత్,నవీన్, అభిషేక్ గౌడ్,రాఘవేంద్ర రెడ్డి వరలక్ష్మి,నిత్య,ఉదయ్ కిరణ్, వెంకటేష్ గౌడ్,అమర్, భాస్కర్,వెంకటేశ్వర్లు, శేఖర్,రమేష్,సురేందర్, శ్రీమూర్తి, కృష్ణ,ప్రవీణ్,విష్ణు, నారాయణ రెడ్డి,నవీన్,రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద కు ఘన నివాళులు

### నేటి యువత స్వామి వివేకనంద అడుగుజాడలలో నడవాలి
### మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, జనవరి12,(ప్రజా కలం ప్రతినిధి)
నేటి యువత స్వామి వివేకనంద అడుగుజాడలలో నడవాలని మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వివేకానంద జయంతిని పురస్కరించుకొని గౌతమ్ నగర్ లో గల వివేకానంద విగ్రహం వద్ద ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవులు ముఖ్యఅతిథిగా హాజరై వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివేకానంద బోధనలు అందరూ అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కిరణ్ పట్నాయక్,కందిబండ నర్సింగరావు,బీఆర్ఎస్ నాయకులు మేకల రామ్ యాదవ్,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన

కూకట్ పల్లి, జనవరి 12, ప్రజా కలం ప్రతినిధి:
సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించే జర్నలిస్టుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వివేకానందనగర్ కాలనీలోని బండారు ఆసుపత్రి యాజమాన్యం జర్నలిస్టుల కోసం ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత గుండె వైద్య శిబిరానికి పీఏసీ చైర్మన్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివేకానందనగర్ కాలనీ అధ్యక్షులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సంజీవరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ నిత్యం ఎంతో మానసిక ఒత్తిడికి



లోనయ్యే జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల సద్ద వహించాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలిచే జర్నలిస్టుల పాత్ర సమాజానికి అత్యంత అవసరం అన్నారు. అనంతరం ఆసుపత్రి నిర్వాహకులు, డాక్టర్ సుశృత్ కుమార్ మాట్లాడుతూ నిత్యం ప్రజల సమస్యల పరిష్కారం కోసం పరితపించే జర్నలిస్టుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో ఈకో, టుడిఇకో, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలతో పాటు గుండె సంబంధిత అన్ని పరీక్షలను నిర్వహించామన్నారు. ఈ గుండె వైద్య శిబిరంలో 60 మంది జర్నలిస్టులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారన్నారు. నిత్యం మానసిక ఒత్తిడికి లోనయ్యే జర్నలిస్టులు ఎక్కువ శాతం బిపి, షుగర్ తో బాధపడుతున్నట్లు గుర్తించామన్నారు. తప్పనిసరిగా సంవత్సరానికి ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆరోగ్య సమస్య వచ్చినా వైద్య సహాయం చేయడానికి తమ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు మాట్లాడుతూ నేటి యాంత్రిక యుగంలో జర్నలిస్టులు తప్పని సరిగా తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ఆసుపత్రి నిర్వాహకులకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా శాఖ తరపున, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జర్నలిస్టు నాయకులు మామిడాల రవీందర్ రెడ్డి, పరమేష్, దయాసాగర్, నిమ్మల శ్రీనివాస్, రాహుల్, నాగరాజు యాదవ్, మాణిక్యరెడ్డి, శేషారెడ్డి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కరీం, లక్ష్మణ్, హరి, భాస్కర్, చంద్ర, బంటు ప్రవీణ్, అంజిబాబు, నగేష్, కిషోర్, నరసింహ, స్థానిక జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

### భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి కృషి చేద్దాం

# మాతృభాషను ప్రేమిద్దాం

### ప్రకృతిని కాపాడుకుందాం
### భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు
### ద వెన్యూ' ఫంక్షన్ హాల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

శంషాబాద్, జనవరి 12, (ప్రజా కలం)
మన మూలాలను మరచిపోకూడదని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. మన మూలాల్లో గొప్ప సంస్కృతి ఉందని, గొప్ప సామాజిక, ధార్మిక విలువలున్నాయని అన్నారు. ఆదివారం ఆయన హైదరాబాద్ అజీజ్ నగర్ వద్ద ఉన్న 'ద వెన్యూ ఫంక్షన్ హాల్' లో స్వర్ణభారత్ ట్రస్ట్ నిర్వహించిన సంక్రాంతి సంబరాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "కన్నతల్లిని, జన్మభూమిని, మాతృదేశాన్ని మరవకూడదు. మనం తెలుగువారం. తెలుగులోనే మాట్లాడుకుందాం. ఇంగ్లిష్ భాష నేర్చుకోవచ్చు, ఆ భాషలో మాట్లాడవచ్చు. కానీ ఇంగ్లిష్ వారిలా మారవద్దు. వారి సంస్కృతికి బానిసలు కావద్దు." అని స్పష్టం చేశారు. పండగలు సమైక్యతా భావాన్ని బోధిస్తాయని వెంకయ్యనాయుడు అన్నారు. సంక్రాంతి పండగ అంటే ప్రకృతిని పూజించే, ప్రృకృతిని ఆరాధించే, ప్రకృతిని ప్రేమించే పండగ అని అన్నారు. "చీమలకు చక్కెర పెట్టి, పశువులకు దండం పెట్టే సంస్కృతి మనది. ఆ సంస్కృతిని మరవద్దు." అని సూచించారు. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే రోజే సంక్రాంతి అని, సూర్యుడే మన జీవితానికి వెలుగు అని శ్రీ వెంకయ్యనాయుడు చెప్పారు. "ఉదయం తలుపు తీయగానే సూర్యుడి కిరణాలతో ఇంట్లోకి వెలుగు వస్తుంది. అలాగే సూర్యుడితో మన జీవనం మమేకమయితే మన జీవితంలోకి వెలుగులు వస్తాయి. పిల్లలందరూ సూర్యోదయానికి పూర్వమే నిద్ర లేవడం అలవాటు చేసుకోవాలి. సూర్యరశ్మి వంటికి తగలాలి." అని చెప్పారు. అందరూ సానుకూల దృక్పథాన్ని అలవర్చుకోవాలని, అప్పుడు అంతా మంచే జరుగుతుందని అన్నారు. సంక్రాంతి సందర్భంగా మన ముందు తరాలకు సంస్కృతీ సంప్రదాయాలను చేరవేసేందుకు, మన పెద్దల వైభవాన్ని తెలియజేసేందుకు ప్రతి ఒక్కరూ 10 అంశాల మీద దృష్టి పెట్టాలన్నది నా ఆకాంక్ష.

1. మన మూలాలకు తరలి వెళదాం. భారతీయ సంస్కృతి పునరుజ్జీవనానికి కృషి చేద్దాం. సేవా కార్యక్రమాల్లో పాల్గొందాం.
2. పాశ్చాత్య జీవనాన్ని అనుకరించటం మానుకుని, భారతీయులుగా జీవనం సాగిద్దాం.
3. ఆరోగ్యాన్ని కాపాడే మన సంప్రదాయ ఆహారమే తీసుకుందాం.
4. ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత పెంచి, రసాయనాల వాడకాన్ని విడనాడుదాం.
5. మన భారతీయ మాతృభాషలను గౌరవించి, ప్రోత్సహించి, మాతృభాషా పరిరక్షణకై ఉద్యమిద్దాం.
6. మన సంపన్నమైన సామాజిక వ్యవస్థను సమగ్ర రూపానికి తీసుకువచ్చిన కుటుంబ వ్యవస్థను కాపాడుకుందాం.
7. సంపదను పెంచుకుంటూ అందులో కాస్త ఇతరులతో పంచుకుందాం.
8. ప్రకృతిని ప్రేమిద్దాం. ప్రకృతితో కలిసి జీవిద్దాం. వ్యాయామం చేద్దాం.
9. మన ఆట, మన పాట, మన బాట, మన మాట, మన భాష, మన యాస, మన గోస, మన కట్టు, మన బొట్టు మరచిపోకుండా కాపాడుకుందాం. 10. మనము మన బాధ్యతలను, కర్తవ్యాలను, పనులను నిర్వర్తించి దేశ భవిష్యత్తుకు సహకరిద్దాం. " అని సూచించారు.

అంతకు ముందు తెలుగుదనం ఉట్టిపడేలా, పల్లె వాతావరణం కళ్లకు కట్టేలా ద వెన్యూ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను శ్రీ వెంకయ్యనాయుడు గారు తన సతీమణి ఉషమ్మగారు, ఇతర కుటుంబసభ్యులతో కలిసి సందర్శించారు. హరిదాసు సంకీర్తనలు, భోగిమంటలు, గాలిపటాలతో ఆవరణ కళకళలాడింది. శ్రీ వెంకయ్యనాయుడు దంపతులు ఎంతో ఉత్సాహంతో గాలిపటాలను ఎగరవేశారు. పాతకాలపు మంచాలపై కుటుంబసభ్యులతో కలిసి కూర్చొని తాము పల్లెలో గడిపిన బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. వ్యవసాయ సంస్కృతిని ప్రతిబింబించే విధంగా ఎడ్లబండి, రోళ్లు, రోకళ్లు, తిరగలి తదితర ఉపకరణాల ప్రదర్శన ఆకట్టుకుంది. పల్లె సంస్కృతిని గుర్తు చేస్తూ చక్కటి ఏర్పాట్లు చేశారని ద వెన్యూ ఫంక్షన్ హాల్ యజమాని శ్రీ తుమ్మల సంపత్ ను అభినందించారు.

ఈ సందర్భంగా సంక్రాంతి ప్రాశస్త్యాన్ని ఆధ్యాత్మిక, లౌకిక కోణంలో శతావధాని ఆముదాల మురళి వివరించారు. తెలుగు జానపద వైభవాన్ని, సంక్రాంతి వైభవాన్ని కళ్ళకు కట్టేలా తమ గానము, జానపద నృత్య



ప్రదర్శనతో డాక్టర్ లింగా శ్రీనివాస్ బృందం అలరించింది. తెలుగు పద్యగానంతో చిరంజీవి విష్ణుభట్ల కార్తీక్ అలరించాడు. స్వర్ణభారత్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ శ్రీమతి దీపావెంకట్ వందన సమర్పణ చేశారు. అంతకుముందు తుమ్మేటి రఘోత్తమ్ రెడ్డి, మరికొందరు రచనలతో రైతునేస్తం వారు ప్రచురించిన 'వండని వంటలు', రఘోత్తమరెడ్డిగారి 'మిద్దెతోట ' పుస్తకానికి హిందీ అనువాదమైన 'బాగ్ వని' పుస్తకాలను శ్రీ వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. సంక్రాంతి సంబరాల్లో చేవెళ్ల ఎంపీ శ్రీ కొండా విశ్వేశ్వర రెడ్డి, అనకాపల్లి ఎంపీ శ్రీ సి.ఎం.రమేశ్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు శ్రీ కామినేని శ్రీనివాస్, వై.ఎస్.చౌదరి, డీఆర్డీవో పూర్వఛైర్మన్ శ్రీ సతీశ్ రెడ్డి, ప్రముఖ చలనచిత్ర నటుడు శ్రీ బ్రహ్మానందం తదితరులు పాల్గొన్నారు.




Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **Kalakonda Ramakrishna**, Printed at M/s. Swetha Offset Printers, H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State and Published from H.No. 2-10-92, Weekly Bazar, Boigally, Nizamabad-503001, Telangana State, Editor: **Kalakonda Ramakrishna**, RNI. Regn.No. TELTEL/2010/33275, Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com